వాడవాడలా తెలంగాణ దశాబ్ది సంబురం

తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను మిర్యాలగూడ, దేవరకొండ, నాగార్జునసాగర్ నియోజకవర్గాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. కాంగ్రెస్, సీపీఐ, టీజేఎస్ ఆధ్వర్యంలో ఈ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆయా పార్టీ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. పలు చోట్ల కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే తెలంగాణ అమరవీరుల స్థూపాల వద్ద నివాళులర్పించారు. – సాక్షి, నెట్‌వర్క్


మిర్యాలగూడ : అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, తదితరులు


దేవరకొండ : ఆర్డీఓ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న ఆర్డీఓ శ్రీరాములు


మిర్యాలగూడ : ఆర్డీఓ కార్యాలయంలో..


మిర్యాలగూడ : ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి


మిర్యాలగూడ : కాంగ్రెస్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్


మిర్యాలగూడ : దామరచర్లలో జాతీయ జెండా ఎగురవేస్తున్న కాంగ్రెస్ మండలాధ్యక్షుడు


వేములపల్లి : ఎంపీడీఓ కార్యాలయంలో..


మిర్యాలగూడ టౌన్ : మున్సిపల్ కార్యాలయంలో..


మిర్యాలగూడ టౌన్ : కోర్టులో జాతీయ జెండాకు వందనం చేస్తున్న న్యాయమూర్తులు, ఆర్డీఓ, తహసీల్దార్లు, న్యాయవాదులు


అడవిదేవులపల్లి : మండల పరిషత్ కార్యాలయంలో..


హాలియా : జాతీయ జెండాకు వందనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


హాలియా : మున్సిపల్ కార్యాలయంలో..


నాగార్జున సాగర్ : కమలానెహ్రూ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న డాక్టర్లు


తిరుమలగిరి : పోలీస్‌స్టేషన్‌లో..


త్రిపురారం : ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జాతీయ జెండా ఎగరవేస్తున్న ఎంపీపీ అనుముల పాండమ్మ


తిరుమలగిరి : తహసీల్దార్ కార్యాలయంలో..


నాగార్జునసాగర్ : జెండాను ఆవిష్కరిస్తున్న నందికొండ మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ


పెద్దవూర : తహసీల్దార్ కార్యాలయంలో..


పెద్దవూర : ఎంపీడీఓ కార్యాలయంలో..


దేవరకొండ : సీపీఐ కార్యాలయంలో..


దేవరకొండ : ఎంపీడీఓ కార్యాలయంలో..


చింతపల్లి : ఎంపీడీఓ కార్యాలయంలో..


దేవరకొండ : మున్సిపల్ కార్యాలయంలో..


దేవరకొండ : కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..


చింతపల్లి : పోలీస్ స్టేషన్‌లో..


డిండి: తహసీల్దార్ కార్యాలయం వద్ద జాతీయ గీతాన్ని ఆలపిస్తున్న అధికారులు


కొండమల్లేపల్లి : ఎంపీడీఓ కార్యాలయంలో..


కొండమల్లేపల్లి : తహసీల్దార్ కార్యాలయంలో..


పెద్దఅడిశర్లపల్లి : తహసీల్దార్ కార్యాలయంలో..


కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో...

స్వీపర్లకు నా జీతం నుంచి నగదు అందిస్తా

- మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : నియోజకవర్గంలోని ప్రభుత్వ హైస్కూళ్లలోని స్వీపర్లకు ప్రతి నెలా తనకు ప్రభుత్వం నుంచి వచ్చే జీతం నుంచి కొంత నగదు అందిస్తానని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నార. . ఆదివారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలో నియోజకవర్గ వ్యాప్తంగా మండలాల్లో, గ్రామాల్లో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానన్నారు. అనంతరం అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


మిర్యాలగూడ టౌన్ : బీఎల్ఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న వార్డు ప్రజలు

బీఎల్ఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం

మిర్యాలగూడ టౌన్ : నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో స్వీపర్లను నియమించి వారికి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తన జీతాన్ని ఐదేళ్ల పాటు వారికి అందిస్తానని ఆదివారం తెలంగాణ అమరవీరుల స్థూపం సాక్షిగా ప్రకటించాడు. దీంతో పట్టణంలోని 45వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బంటు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఫ్లెక్సీకి స్థానిక వార్డు ప్రజలు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె ఖాజా, జమాల్, వెంకటమ్మ, హర్ష, వెంకటమ్మ, సయ్యద్, కౌసల్య, నక్క కమలమ్మ, ముస్తాఫా పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల సంబరాలు

హాలియా : మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానం బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకోవడంపై స్థానిక బీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు చేసుకున్నారు. పెద్ద ఎత్తున బాణా సంచాకాల్చి స్వీట్లు పంపిణీ పంచుకున్నారు. పట్టణంలో తెలంగాణ తల్లి విగ్రహానికి ఆ పార్టీ నేతలు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, మున్సిపల్ ఫ్లోర్ వెంకట్‌రెడ్డి, నాయకులు వెంకటేశ్వర్లు, వెంకటయ్య, రాంబాబు, ఎల్లయ్య, రామలింగయ్య, శ్రీను, జానకిరాములు, సైదులు, కంచుకొమ్ముల ఉన్నారు.


అమరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


విజేత కళాశాలలో కలుసుకున్న డిగ్రీ పూర్వ విద్యార్థులు

మిర్యాలగూడ : పట్టణంలోని విజేత డిగ్రీ కళాశాలలో 2003–06 విద్యా సంవత్సరంలో డిగ్రీ పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆదివారం కళాశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కళాశాలలో గత స్మృతులను నెమరువేసుకొని ఆహ్లాదంగా గడిపారు. అనంతరం నాడు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాటి కళాశాల ప్రిన్సిపాల్ హరిప్రసాద్, అధ్యాపకులు తమ్మడబోయిన వేణు, వెంకటేశ్వర్‌రావు, సోమిరెడ్డి, నరేందర్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, విద్యార్థులు బంటు నాగరాజు, నరేష్, గోవింద్, జహంగీర్, సైదులు, సమీర్, రాణా ప్రతాప్, అరుణ, నాగలక్ష్మీ, జాకియా, రమ్య, విజయలక్ష్మీ, ఆండాలు, అజయ్, రాంబాబు, సైదా, రాఘవేంద్ర, హనుమంతు, నరేష్ తదితరులు ఉన్నారు.

క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మిర్యాలగూడ అర్బన్ : మండలంలోని అవంతీపురం సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా పలు గ్రామాల్లో సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పాడుతుందని ట్రాన్స్‌కో ఏఈ అమర్‌సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. యాద్గార్‌పల్లి ఇండస్ట్రియల్ ఏరియాతో తో పాటు అవంతీపురం, ఆలగడప, సుబ్బారెడ్డిగూడం, జాలుబాయితండా, రాయినిపాలెం, బాదలాపురం, ముల్కలకాల్వ గ్రామాలలో ఉదయం 7గంటల నుంచి 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సిబ్బందికి సహకరించాలని కోరారు.

కమిటీలు నియమించాలి

దేవరకొండ : విద్యాసంస్థలు ప్రారంభం కాకముందే ఫీజు రెగ్యులేటరీ కమిటీలు ప్రభుత్వం నియమించాలని సమాచార హక్కు చట్టం ప్రచార సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కాట్రావత్ రాజునాయక్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఫీజలు నియంత్రణ లేకపోవడంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేత

త్రిపురారం : మండలంలోని రూప్లతండా గ్రామ పంచాయతీ పరిధిలో ఇస్లావత్ తండాలో బంజారా మహిళ ఎన్‌జీఓ, హరిప్రియలు సంయుక్తంగా 150 మంది విద్యార్థులకు నోట్‌బుక్స్ పెన్నులను ఆదివారం పంపిణీ చేశారు. విద్యార్థులకు చదువులకు నిరంతరం చేయూతనందిస్తున్న డాక్టర్ ఆనంద్‌ను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గణపతి అభయ ఆంజనేయ స్వామి ఆలయ పౌండర్ ఈసీ గోపాల్ సుజాత, పూర్ణిమ పాల్గొన్నారు.

జూలై 10న జగన్నాథ రథయాత్ర

దేవరకొండ : జూలై 10న దేవరకొండ పట్టణంలో జగన్నాథ రథయాత్ర నిర్వహించనున్నట్లు కూకట్‌పల్లి ఇస్కాన్ టెంపుల్ అధ్యక్షుడు మహేశ్వరసింగ్ దాస్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో నిర్వహించిన సమావేశంలో రథయాత్ర నేపథ్యంలో కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా జూలై 6న జగన్నాధ రథయాత్ర జరుపుతున్నట్లు తెలిపారు.అందులో భాగంగా దేవరకొండలో జూలై 10న రథయాత్రను నిర్వహించాలని సమావేశంలో తీర్మానం చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో చైర్మన్ నీలా పాండరయ్య,కో-ఛైర్మన్ చిలువేరు చంద్రమౌళీ, అధ్యక్షులు చీదెళ్ల వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా నక్క వెంకటేశ్వర్లు, కోశాధికారిగా పేండ్కర్ నాగేశ్వర్ రావు, మంజు అగర్వాల్, ఉత్తం మూర్తి, తదితరులున్నారు.

కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

కొండమల్లేపల్లి : మహిళలు ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొల్ ముంతలపహాడ్ మాజీ సర్పంచ్ రమావత్ రవినాయక్ కోరారు. విలేజ్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ఈఎస్ఎస్‌వీవై కన్స్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ వారి సహకారంతో మండలంలోని కొల్‌ముంతలపహాడ్ ఎక్స్ రోడ్డు వద్ద గల విలేజ్ డెవలప్‌మెంట్ కార్యాలయంలో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు నాగేంద్ర, ప్రమీలకుమారి, నిహారిక, లావుడి భాషా, టైలరింగ్ మాస్టర్ ఎన్.శాంతి పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

మిర్యాలగూడ టౌన్: 15 రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడిన పట్టణానికి చెందిన ఆటో డ్రైవర్ మస్తాన్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం ఆదివారం స్నేహ అప్పి ఆటో వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు పత్తిపాటి నవాబు ఆధ్వర్యంలో మస్తాన్‌కు రూ.10వేలను ఆర్థిక సాయంగా అందజేశారు. అదే విధంగా 50 కేజీ బియ్యాన్ని కూడా అందించారు. ఈ కార్యక్రమం యూనియన్ నాయకులు ఎండీ జాహీంగీర్, ఎస్‌కె సలీం, శ్రీను, రాజు, శంభయ్య, వెంకన్న, బాలు, సైదులు, మల్లు, సత్యం, శ్రీను, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా నాభిశిల వార్షికోత్సవం


నాభిశిలకు అభిషేకం చేస్తున్న భక్తులు

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలో ఆదివారం నాభిశిల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాభిశిలకు అభిషేకం నిర్వహించిన అనంతరం హోమం, ఇతర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు బోనాలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కేసాని లింగారెడ్డి, మారం రవీందర్‌రెడ్డి, నాయిని సుభాష్‌రెడ్డి, యుగంధర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మయ్య, వెంకటయ్యయాదవ్ పాల్గొన్నారు.